జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 5-3-2026 పేజీ :12




## జోష్‌గా హోలీ సంబరాలు

04




## క్యాతనపల్లి ఎన్నికల రగడ

# కీడు ఎవరికి? మేలు ఎవరికి?

- ఆధిపత్య పోరుతో ఆగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నిక
- నేతల అహంకారానికి ప్రజలే బలి?
- కుంటు పడనున్న అభివృద్ధి, సంక్షేమం

02

మంచిర్యాల ప్రతినిధి మార్చి 4 ప్రజా జ్యోతి

క్యాతనపల్లి మున్సిపాలిటీ రాజకీయ రగడ మరోసారి ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చింది.ప్రజా స్వామ్య బద్దంగా జరిగిన ఎన్నికల పక్రియలో ప్రజల నిర్ణయానికి తూట్లు పొడిచేలా నేతల తీరు ఉంది.ఎప్పడు చైర్మన్ ఎన్నిక పక్రియ ఉంటుందో ఎవరికి కీడు జరుగుతుందో?ఎవరికి మేలు జరుగుతుందో? తెలియని గందరగోళం నెలకొంది. రాజకీయ నేతల అహంకారానికి ఈ ఎ న్నిక నిదర్శనంగా నిలిచిందనే అభిప్రాయం క్యాతన పల్లి మున్సిపాల్టీ ప్రజలలో నెలకొంది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల తర్వాత చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, వాగ్వాదాలు, చివరకు రాళ్లు రువ్వు కునే స్థాయికి చేరుకోవడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఫలితంగా చైర్మన్ ఎన్నిక వాయిదా పడటం స్థానిక ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలించింది. ఈ రాజకీయ సంక్షోభంలో ప్రధానంగా రెండు శక్తులు తలపడుతున్నాయి — కాంగ్రెస్ వర్గం తరపున చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మరోవైపు బిఆర్ఎస్ తరపున మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్. ఒకరు అధిష్ఠానం మెప్పకోసం ఆధిపత్యాన్ని చాటుకోవాలనుకుంటే, మరొకరు రాజకీయ పునర్వైభవం కోసం పోరాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## జైళు లోను హింసించారు




క్రమంగా తనపై కేసులు న మోదు చేసి ఆదిలాబాద్ జైల్లో పెట్టిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు పోలీసులతో కలిసి జై ల్లోనూ తనను వేధింపులకు గురి చేశారు అని బి ఆర్ ఎస్ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే బా ల్క సుమన్ అన్నారు. 14 రోజులపాటు అదిలాబాద్ జి ల్లా జైలులో శిక్షను అనుభ విం చి బుధవారం బెయిల్ పై వి డుదలైన బాల్క సుమన్ ఈ సందర్భంగా విలేకరులతో మా ట్లాడారు. తనను అరెస్టు చేసి జైల్లో పెట్టడం కక్షపూరిత మైం దని ఆయన విమర్శించారు.

07

# క్యాతనపల్లి ఎన్నికల రగడ కీడు ఎవరికి? మేలు ఎవరికి?

మున్సిపల్ చైర్మన్ పదవి సాధించడమే లక్ష్యంగా రెండు వర్గాలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటూ పరిస్థితిని ఉద్రిక్తం చేశాయి. సమావేశాలు వాగ్వాదాలకు, తోపులాటలకు దారి తీసి చివరకు చట్టసంక్షోభ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రజాస్వామ్య ప్రక్రియ అయిన చైర్మన్ ఎన్నిక వాయిదా పడటం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసింది. "మా ఓటుతో గెలిచిన వారే మా అభివృద్ధిని అడ్డుకుంటే, మేమెవరిని నమ్మాలి?" ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించే తీరు ఇదేనా అని క్యాతనపల్లి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పనులు నిలిచిపోవడం, పరిపాలనా నిర్ణయాలు ఆలస్యం కావడం, అధికార యంత్రాంగం స్పష్టత లేకుండా ఉండటం ఇవన్నీ ప్రజా సంక్షేమానికి అడ్డుకట్ట వేయడమేనని ప్రజలు మండిపడుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, అభివృద్ధి వాగ్దానాలు ఎక్కడ? అధికార పోరులో ప్రజా సమస్యలు పక్కన పడిపోయాయి. డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మత్తులు, తాగునీటి కొరత, పారిశుధ్య లోపాలు పరిష్కారం కోసం ఎదురుచూస్తుండగా నాయకులు మాత్రం కుర్చీ కోసం తలపడుతున్నారు. ఓటరు ఆగ్రహం రేపటి ఎన్నికల్లో ఎలా ప్రతిఫలిస్తుందో చూడాలి. రాజకీయ ఆధిపత్యం కోసం నడిచే ఈ పోరులో చివరకు శిక్ష అనుభవించేది ఎవరు? ప్రజలేనా? లేక ప్రజల తీర్పుతో నాయకులేనా?

**కీడు ఎవరికి? మేలు ఎవరికి?**

ఈ రగడతో తాత్కాలికంగా ఒక వర్గానికి రాజకీయ లాభం కలిగినా, దీర్ఘకాలంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతిష్ఠ దెబ్బతింటోంది. పెట్టుబడులు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ నిధుల వినియోగం ఆలస్యమవుతున్నాయి. ప్రజలు కోరేది ఆధిపత్యం కాదు, అభివృద్ధి. ప్రతీకారం కాదు, పరిపాలన. కుర్చీ కోసం కాకుండా సం క్షేమం కోసం నాయకులు పనిచేయాలని వారు ఆశిస్తున్నారు. ఇరువురు నేతలు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఆధిపత్య పోరుకు ముగింపు పలికి, ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవించి, మున్సిపల్ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలి. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఓటరు తీర్పు మరింత కఠినంగా ఉండొచ్చు. క్యాతనపల్లి రగడరాజకీయ నాయకుల అహంకారానికి ప్రతిబింబమా? లేక ప్రజాస్వామ్యానికి పరీక్షనా అనేది ? సమాధానం త్వరలోనే బయటపడనుంది.

## సెంట్రల్ ఫోర్స్ లో ఉద్యోగాలు సాధించిన అక్కాచెల్లెళ్లకు సన్మానం.

**జన్నారం,మార్చ్4(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని పోనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ కు చెందిన బొమ్మిడి సుజాత - రాజేందర్ ల కుమార్తెలు శ్రావ్యరాణి, ప్రవళిక ఇరువురు సెంట్రల్ గవర్నమెంట్ లోని సిటీబీపీ, సీఐఎస్ఎఫ్ ఉద్యోగాలలో ట్రైనింగ్ పూర్తి చేసుకొని ఒకరు జమ్మూ కాశ్మీర్, ఒకరు ఢిల్లీలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. విశ్రాంతి నిమిత్తం వారి ఇంటికి వచ్చారు. మిలటరీ ఉద్యోగ సాధించిన అక్కాచెల్లెళ్లకు బుధవారం రోజున హరిత రిసార్ట్ మేనేజర్ వీరేందర్, మరియు యువజన మహేంద్ర సంఘం అధ్యక్షులు సంద కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలువేరి సుధీర్ కుమార్, గౌరవాధ్యక్షులు పర్ల శంకర్, పోతు సురేష్ లు ఘనంగా సన్మానించారు. దేశ సేవ చేయడం కోసం కష్టపడి మిలటరీలో ఉద్యోగాలు సాధించిన అక్కా చెల్లెల్లు శ్రావ్యరాణి, ప్రవళిక లు మండళానికే గర్వకారణమని అన్నారు.




## అంబరాన్నంటిన హోలీ సంబరాలు.

**జన్నారం,మార్చ్4(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రం తోపాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం రోజున హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. యువకులు, మహిళలు, పెద్దలు, పిల్లలు సాంప్రదాయ రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకొని హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సౌండ్ సిస్టం బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ రంగులను చల్లుకున్నారు.రసాయన రంగులతో చర్మ వ్యాధులు వస్తాయని,కళ్ళకు ప్రమాదమని డాక్టర్లు చెప్పడంతో రసాయన రంగులను పక్కనపెట్టేసి సాంప్రదాయ రంగులతో హోలీ వేడుకలను జరుపుకున్నారు



## లయన్స్ క్లబ్ సేవలు ప్రశంస నీయం

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 4, (ప్రజా జ్యోతి):** సమాజానికి, పేదలకు లయ న్స్ క్లబ్ అందిస్తున్న సేవలు ప్ర శంసనీయమని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ల యన్స్ క్లబ్ అనేక సామాజి క కార్యక్రమాలు చేస్తున్న సంగ తి మనకు తెలిసిందే అయితే ఈ సమ్మర్ సీజన్ ను దృష్టి లో ఉంచుకొని ప్రజలు దాహార్తి ని తీర్చడానికి లయన్స్ క్లబ్ ఆ ధ్వర్యంలో అదిలాబాదులో ని కలెక్టర్ చౌక్ లో చలివేంద్రం ఏ ర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా పాల్గొ న్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే మావల సర్పంచ్ ధర్మ పురి చంద్రశేఖర్, అదిలాబాద్ ఏడవ వార్డు కౌన్సిలర్ దుమ్మ ని రాము, ఖానాపూర్ కౌన్సిల ర్ గజ్జల విజయ్, తుడుందె బ్బ రాష్ట్ర నాయకులుసోయం విక్రమ్, ఆదివాసి నాయకులు కాత్లే బుచ్చన్న, చాకటి చంద్ర కాంత్, ఈ కార్యక్రమంలో ల యన్ క్లబ్ అధ్యక్షుడు లింగం పల్లి శశికాంత్, నాతరి ప్రవీణ్, సాయి, గణేష్, బాపు రావు, అశోక్, సురేష్, చరణ్, కిరణ్ , అఖిల్, ప్రదీప్, మల్లేష్, హరీష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లైన్మెన్ దివాస్.

**లక్షెట్టిపేట, మార్చి4(ప్రజాజ్యోతి)** పట్టణంలోని ఏడీఈ కార్యాలయ ఆవరణలో లైన్ మెన్ దివాస్ ను పురస్కరించుకొని బుధవారం పలువురు లైన్ మెన్ లను ఘనంగా శాలువాలు కప్పి సన్మానించి, లైన్మెన్ దివాస్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ.... విద్యుత్ సరఫరా, నియంత్రణ విభాగాల్లో లైన్ మెన్ లు నిరంతరం అప్రమత్తంగా ఉండటం వలననే వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలుగకుండా సేవలు అందుతాయని వివరించారు. రాత్రి, పగలు తేడా లేకుండా విద్యుత్ సరఫరా విషయంలో లైన్మెన్ లు కీలకంగా పని చేయాల్సి ఉంటుందన్నారు. సంస్థ సీఎండీ ఆదేశాలతో లైన్మెన్ లను సత్కరించి, మెమెంటో లను బహుకరించినట్లు తెలిపారు. అంతకుముందు ఏఈ గణేష్ మాట్లాడుతూ లైన్ స్టాఫ్ అంకిత భావంతో పని చేయాలని, సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో భద్రత నియామాలు పాటిస్తూ, అవినీతికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం లైన్మెన్ లను సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నూరులో సోలార్ హైమాస్ట్ లైట్లతో అభివృద్ధి జోరు

**చెన్నూరు, మార్చి 4 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బొగ్గు గనుల కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చొరవతో చెన్నూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ ప్రధాన రహదారులు అలాగే 18 వార్డులకు సంబంధించిన అవసరమైన ప్రాంతాల్లో సోలార్ హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలతో చెన్నూరు మున్సిపాలిటీతో పాటు క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలు కూడా ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయి. చెన్నూర్ నియోజకవర్గానికి గడ్డం వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యేగా, మంత్రి గా ఉండటం తమకు అదృష్టమని ప్రజలు అంటు న్నారు. ఈ క్రమంలో బుధవారం చెన్నూరు పట్టణంలోని జెండవాడ ప్రాంతంలో సోలార్ హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేశారు. 2వ వార్డు జెండవాడలోని కమ్మలోల్ల వాడ పెద్ద బావి సమీపంలో ఈ హైమాస్ట్ సోలార్ లైట్ ఏర్పాటు చేయగా, స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పెద్దింటి పద్మ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పట్వారీ సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కే. సలీం, కమ్మల సంతోష్ తదితరులు పాల్గొన్నారు. జెండవాడ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# అంగన్వాడి కేంద్ర నిర్వహణ అభినందనీయం





**మంచిర్యాలరూరల్ మార్చి 04(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 58వ డివిజన్ గో సేవా మండల్‌లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రం పనితీరు అభినందనీయమని 58వ డివిజన్ కార్పొరేటర్ బొట్ల అనిత పేర్కొన్నారు. బుధవారం అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు శ్రీమంతాలు,పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ జ్యోతి,అంగన్వాడి టీచర్ రమాదేవి, ఆయా మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొట్ల అనిత మాట్లాడుతూ కేంద్రం నిర్వహణ సంతృప్తికరంగా ఉందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని చెప్పారు. అలాగే గర్భవతులు సమయానుసారంగా వైద్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని, పిల్లల శారీరకమానసిక ఎదుగుదలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం,పోషణ, విద్యాభివృద్ధి విషయంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం 58వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికైన బొట్ల అనితను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు,అంగన్వాడి కేంద్రం చిన్నారులు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు సమాజంలో ఆరోగ్యవంతమైన తరం నిర్మాణానికి దోహదపడుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# మంచిర్యాల శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత

**మేయర్ ధర్ని మధుకర్**

**మంచిర్యాల, 4 మార్చి (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 5 నుంచి ఏప్రిల్ 24, 2026 వరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో "మంచిర్యాల శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మంచిర్యాల నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌పై సమావేశాన్ని మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య మహేష్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ మేనేజర్ కరుణాకర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏ విధంగా విజయవంతంగా అమలు చేయాలనే అంశంపై సమావేశంలో విపులంగా చర్చించారు. అందరి అభిప్రాయాలను తీసుకుని కార్యాచరణను రూపొందించారు. అనంతరం పత్రికా విలేకరుల సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పరిశుభ్రతపై పలు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొకిరాల ప్రేమ సాగర్ రావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని ముందు తీసుకెళ్తామన్నారు. అందులో భాగంగానే మంచిర్యాల నగర అభివృద్ధి లక్ష్యంగా పాలన యంత్రాంగం నేటి (గురువారం) నుంచి 60 డివిజన్లలో ప్రజల ముందుకు వచ్చి విస్తృత కార్యక్రమాలను అమలు చేయనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ,అన్ని గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల తొలగింపు,అన్ని రహదారుల స్వీపింగ్,కాలువల డీసిల్టింగ్ మరియు మట్టి తొలగింపు,కచ్చా కాలువల డీసిల్టింగ్, రోడ్డు




పక్కన పేరుకుపోయిన మట్టిని తొలగించడం,ఫాగింగ్ ద్వారా దోమల నియంత్రణ చర్యలు,ప్రజారోగ్య సమస్యల నివారణకు శుభ్రత చర్యలు, నీటి నిల్వ ప్రాంతాల తొలగింపు,ప్లాస్టిక్ సేకరణ, మట్టి రహదారుల లెవలింగ్, ఖాళీ స్థలాల శుభ్రపరిచే పనులు చేపట్టనున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రజల సహకారంతోగుంతల మరమ్మత్తులు,చిన్నకాలువల మరమ్మత్తులు,అగ్నిప్రమాద నివారణ చర్యలు, తాగునీటి పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మత్తులు,తక్కువ ప్రెషర్ ఉన్న ప్రాంతాల్లో నీటి సమస్యల పరిష్కారం, బ్లాక్ అయిన డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రపరచడం,కొత్త సర్వీస్ కనెక్షన్ల ఏర్పాటు,బోర్‌వెల్ మరమ్మత్తులు,బోర్‌వెల్ పంపులు, స్టార్టర్ల మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు వివరించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల ప్రజలంతా సహకరించి నగర అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని మేయర్ కోరారు.



# పార్ధ గ్రామానికి శాశ్వత నీటి పరిష్కారం

## మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు చొరవ

**కెరమెరి, మార్చి 4 (ప్రజా జ్యోతి):** కెరమెరి మండలం పరిధిలోని పార్ధ గ్రామపంచాయతీకి చెందిన సంగమేశ్వర్ గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామంలో త్రాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు చొరవతో కొత్త బోరు బావి మంజూరు చేయించారు. ఈ బోరు బావి ద్వారా గ్రామస్తులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులోకి రావడంతో వారు గొప్ప ఊరట వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులు తొలగిపోవడంతో గ్రామ ప్రజలు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడవి చిత్రరేఖ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మునీర్ అహ్మద్, మండల అధ్యక్షుడు కుసుంరావ్, ఉప సర్పంచ్ గ్రామ పటేల్ మాడవి బొజ్జిరావు, మాడవి మాధు, మాజీ సర్పంచ్ ననేశ్వర్, వార్డు సభ్యురాలు గ్రామ పెద్దలు సీతారాం, తుకారం తదితరులు పాల్గొన్నారు.ం

# కుల పెద్దల మాట వినలేదని కుటుంబ బహిష్కరణ

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 4 ప్రజా జ్యోతి :** కుల పెద్దల మాట వినలేదనే కారణంతో ఓ కుటుంబాన్ని సామాజికంగా బహిష్కరించిన ఘటన వాంకిడి మండలంలో వెలుగుచూసింది. బాధిత కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. బాధితుల వివరాల ప్రకారం.. పెంచికల్‌పేట్ మండలానికి చెందిన పెండెష్‌కు వాంకిడి మండలానికి చెందిన లావణ్యతో 2016లో వివాహం జరిగింది. లావణ్య తల్లిదండ్రులు ఒక్కగానొక్క సంతానం కావడంతో అల్లుడిని ఇల్లరికం తీసుకొచ్చారు. అనంతరం వాంకిడిలో బార్బర్ (కటింగ్) షాపు ఏర్పాటు చేశారు. అయితే తమ అనుమతి లేకుండా షాపు ప్రారంభించారని మంగలి కుల పెద్దలు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు బాధితులు తెలిపారు. షాపులో నాలుగు కుర్చీలు కాకుండా రెండు మాత్రమే పెట్టాలని సూచించారని, ఆ మాట వినకపోవడంతో తమ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసినట్లు ఆరోపించారు. గత ఏడేళ్లుగా గ్రామంలో జరిగే శుభకార్యాలకు పిలవకపోవడం, తమ ఇంటికి ఎవరూ రాకుండా సామాజికంగా దూరం పెట్టడం వంటి వేధింపులకు గురిచేస్తున్నారని వాపోయారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.



# క్యాతనపల్లిలో ప్రజాతీర్పును గౌరవించండి




**రామకృష్ణాపూర్,మార్చి 4 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో రాజకీయ పరిణామాలు వేడెక్కాయి. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో చోటుచేసుకున్న ఘటనలపై విపక్షాలు తీవ్ర స్థాయిలో స్పందించాయి. ప్రజాస్వామ్య విలువలను అధికార పక్షం కాలరాస్తోందని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఘాటైన విమర్శలు చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును వక్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మెజార్టీ సాధించిన కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని పేర్కొన్నారు. "మా 14 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయడానికి వచ్చిన సమయంలో కాంగ్రెస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా ఉద్రిక్త పరిస్థితులు సృష్టించారు. మహిళా కౌన్సిలర్లపై భౌతిక దాడులు జరగడం అత్యంత దురదృష్టకరం అని విమర్శించారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మిని కార్యక్రమ స్థలంలోకి అనుమతించలేదని, బబ్బర స్వర్ణలత ఆలస్యంగా రావడానికి అక్కడి ఉద్రిక్త వాతావరణమే కారణమని తెలిపారు. పోలీసుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఆర్కేపీ ఎస్సై అధికార పరిధిని అతిక్రమించి వ్యవహరించారని ఆరోపించారు ఏ అధికారం తో నా నివాసంపై సోదాలు నిర్వహించారు చట్టం అధికార పక్షానికి మాత్రమేనా అంటూ ప్రశ్నించారు. సీనియర్ నాయకులను అక్రమ కేసుల్లో ఇరికిస్తూ, జైలులో కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ నెల 17న జరిగిన ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పూర్తి వీడియో ఫుటేజీని తక్షణమే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. భూమయ్య గౌడ్ నివాసంపై సింగరేణి అధికారుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ, అది రాజకీయ కక్షసాధింపే అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని కేసులు నమోదు చేసినా, జైళ్లకు పంపినా భయపడబోమని స్పష్టం చేసిన బాల్క సుమన్, సీపీఐబీఆర్ఎస్ కలిసికట్టుగా ప్రజా హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాయని వెల్లడించారు. ప్రజల మద్దతే తమ బలం అని, చివరికి ప్రజాస్వామ్యమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# మంచిర్యాలలో జోష్‌గా హోలీ సంబరాలు

**మంచిర్యాల, 4 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంతో పాటు సింగరేణి కార్మిక కుటుంబాలు బుధవారం రెండో రోజు హోలీ పండుగను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం హోలీ పండుగ రోజున చంద్రగ్రహణం ఉండటంతో పండితుల సూచనల మేరకు చాలామంది హోలీ వేడుకలను వాయిదా వేసి బుధవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు రంగురంగుల గులాలును చల్లుకుంటూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యంగా అపార్ట్మెంట్లలో వివిధ వర్గాలకు చెందిన కుటుంబాలు కలిసి హోలీ ఆడుతూ, పిల్లలతో కలిసి ఆనందంగా సమయం గడిపారు. పండుగ ఏ రోజైనా, ఎలా వచ్చినా హోలీకి ఉన్న ప్రత్యేకత ఎప్పటికీ గుర్తుండి పోతుందని ఈ సందర్భంగా వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదే సందర్భంలో కూలి పనులు చేసే పురుషులు, మహిళలకు వారు పనిచేసే యజమానులు కూలి డబ్బులతో పాటు హోలీ ఇనాం కింద అదనంగా నగదు అందించడంతో, అలాంటి వారు కూడా పండుగను ఉత్సాహంగా జరుపుకున్న దృశ్యాలు కనిపించాయి. హోలీ పండుగ సందర్భంగా మంగళవారం ప్రభుత్వపరంగా, సింగరేణిలో సెలవు ప్రకటించగా, బుధవారం పండుగ జరుపుకోవాలని పండితులు సూచించినప్పటికీ సెలవు లేకపోవడంతో వ్యాపార సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా కొనసాగాయి. ఏది ఏమైనా 2026 సంవత్సరంలో హోలీ పండుగను రెండు రోజులపాటు (మంగళవారం, బుధవారం) జరుపుకోవడం మంచిర్యాల ప్రజలకు ఒక ప్రత్యేక అనుభూతిగా నిలిచింది



## ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైన తిమ్మాపూర్ విద్యార్థి శివ



**జన్నారం,మార్చ్4(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని తిమ్మాపూర్ ఎంపీయూపీఎస్ పాఠశాల విద్యార్థి గోవిందుల శివ కుమార్ ప్రతిష్టాత్మకమైన 'ఇన్‌స్పైర్' అవార్డుకు ఎంపికైనట్లు పాటశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రాజు తెలిపారు. విద్యార్థి శివ కుమార్ తన సృజనాత్మక ఆలోచనలతో రూపొందించిన సైన్స్ ప్రాజెక్టుకు గాను ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నుండి లభించే ఈ అవార్డు కింద, ప్రాజెక్టు అభివృద్ధి కోసం విద్యార్థికి 10,000 రూపాయల నగదు ప్రోత్సాహకం అందినట్లు తెలిపారీ. ఇన్స్పైర్ అవార్డు అందుకున్న విద్యార్థి శివ కుమార్ ను, గైడ్ టీచర్ మరియు ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రాజు ను మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు కే. రామ్ రెడ్డి, బీనా, గ్రామస్తులు అభినందించారు

# చదువుకున్న పాఠశాల పై మమకారం

**-పదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థుల అండ**

**దండేపల్లి, మార్చి 4 (ప్రజాజ్యోతి)** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రిని అందజేశారు. 2005-2006 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఎస్కే వజీర్, అల్లంల శేఖర్, ఇంటి వెంకటేష్‌లు తమ ఉదారతను చాటుకుంటూ సుమారు 9,000 రూపాయల విలువైన విద్యా సామాగ్రిని విరాళంగా ఇచ్చారు. 66 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి, పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా విద్యార్థుల కోసం ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు సి.ఆర్.పి తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో చదివితేనే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు

**మంచిర్యాల, 4, మార్చి (ప్రజా జ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదగడమే నిజమైన దేశ సేవ అని మంచిర్యాల జిల్లా మాధవ సేవ సమితి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మిట్టపల్లి రవీందర్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, కంపాస్ బాక్సులు, స్కేలు, పెన్సిళ్లు, షార్పనర్లు తదితర పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న మొత్తం 12 మంది విద్యార్థులకు ఈ పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాధవ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ ఇంచార్జి డాక్టర్ చందూరి సంతోష్, కోశాధికారి రేవెల్లి బాపూజీ, సంస్థ సభ్యులు చంద్ర కిరణ్ కుమార్, పెంట శ్రీనివాస్, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీర్ సప్దర్ అలీ ఖాన్



ఉపాధ్యాయులు బి. సమ్మయ్య, కే.నాగకుమారి, ఎన్. జ్ఞానేశ్వర్, వి. విశ్వప్రసాద్, ఇ.లక్ష్మయ్య తదితరులు హాజరయ్యారు

## ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం: మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్

**ఆసిఫాబాద్,టౌన్ మార్చి 4 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణంలోని 17వ వార్డు జామా మస్జిద్ సమీపంలో గత కొన్ని రోజులుగా వాటర్ మోటార్ చెడిపోవడంతో కాలనీవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం ఈ విషయాన్ని స్థానికులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. తన సొంత ఖర్చులతో మోటార్‌కు మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో కాలనీవాసుల సమస్య తీరింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ మాట్లాడుతూ ప్రజా సేవే తన పరమావధి అని, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. తమ వినతిని వెంటనే స్వీకరించి సమస్యను



పరిష్కరించినందుకు కాలనీవాసులు వైస్ చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గంధం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ నిసార్, షబ్బీర్, రాజు, కాలనీవాసులు తాహెర్ హుస్సేన్, బాబా, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సైబర్ జాగృతి కార్యక్రమాలు





లి “సైబర్ మోసాలకు చెక్‌డ అప్రమత్తతే రక్షణ”

**మంచిర్యాల, 4 మార్చి ( ప్రజా జ్యోతి ):** రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. సైబర్ జాగృతి దివస్ సందర్భంగా మార్చి నెల తొలి బుధవారం, మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌ల పరిధిలో ఈ కార్యక్రమాలను చేపట్టారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో, డిజిటల్ యుగంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అప్రమత్తత పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ మోసాలు, ఫిషింగ్ కాల్స్, ఓటీపీ పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు, నకిలీ లింకులు, సోషల్ మీడియా మోసాలపై సమగ్ర అవగాహన కల్పించారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్, అనుమానాస్పద లింకులు, ఆకర్షణీయమైన ఆన్‌లైన్ ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయరాదని స్పష్టం చేశారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ప్రజలను కోరారు. సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని పోలీసు అధికారులు తెలిపారు.



## మంచిర్యాల కార్పొరేషన్ అధికారుల తీరు సరి కాదు

**బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు**

**మంచిర్యాల,4,మార్చి,(ప్రజా జ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ హమాలివాడలో డ్రైనేజీ అంశం విషయంలో కార్పొరేషన్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు బుధవారం తీవ్రంగా విమర్శించారు. 56వ డివిజన్ నుంచి బహుజన్ సమాజ్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన అడ్వకేట్ ఉప్పరి సాగర్‌పై కక్షసాధింపు చర్యలుగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని అధికారుల ఒత్తిడి పెంచడం ప్రజాస్వామ్య విరుద్ధమని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జోన్ ఇంచార్జి కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా ఇంచార్జి దాగాం శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, బాంసేఫ్ జిల్లా కన్వీనర్ శెట్టి శంకరయ్య, జిల్లా నాయకురాలు శెట్టి ప్రవళిక, పట్టణ నాయకులు వేముల కిరణ్, మడి పెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యకు చెక్ 1వ వార్డులో బోరింగ్‌లు రిపేర్

**జాడి వినోద్ ఆధ్వర్యంలో బోరింగ్‌ల మరమ్మతులు**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 4 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జానకృపూర్ పరిధిలోని 1వ వార్డులో పనిచేయకుండా ఉన్న బోరింగ్‌లకు జాడి వినోద్ ఆధ్వర్యంలో మరమ్మతులు పూర్తి చేశారు. కొంతకాలంగా బోరింగ్‌లు పనిచేయకపోవడంతో త్రాగునీటి సమస్య తీవ్రంగా మారింది. గ్రామ పంచాయతీ ప్రతినిధులు స్పందించి వెంటనే చర్యలు తీసుకుని చెడిపోయిన బోరింగ్‌లను రిపేర్ చేయించారు. ఈ చర్యతో స్థానిక ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తొలగి, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని ప్రతినిధులు తెలిపారు.



# జిల్లాలో మార్చి 6 నుండి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళి క' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై కలెక్ట ర్ రాజర్షి షా సమీక్ష

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 4, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆదేశాల మేరకు జి ల్లాలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పక ఢ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపా రు. బుధవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో ఐటిడిఎ పీఓ యువరాజ్ మర్మాట్, స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ లతో కలిసి ఆయన ఈ కార్యక్రమంపై సమీక్షా స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, క్షేత్రస్థాయిలో ప్రభు త్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ 99 రోజుల కా ర్యక్రమం 10 ప్రధాన అంశాల ఆధారంగా సాగుతుందని, ప్రతి అంశానికి ఒక నోడల్ అధికారి పర్యవేక్షణ ఉంటుం దని పేర్కొన్నారు. మార్చి 6 నుండి 15 వరకు అన్ని గ్రామా లు, మున్సిపాలిటీలు, ప్రభు త్వ కార్యాలయాలలో పారి శుధ్య డ్రైవ్ పెండింగ్ ఫైళ్ల ప రిష్కార కార్యక్రమం చేపట్టాల ని, మార్చి 12న కొత్తగా ఎన్ని కైన సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులకు ప్ర భుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ అందిం చడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, రైతు భరోసా, ఇం దిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి వంటి సంక్షేమ పథకాల లబ్ధి దారుల వివరాలను చదివి వి నిపించాలని తెలిపారు. గ్రామ స్థాయి (ఏప్రిల్ 2), మండల



స్థాయి (ఏప్రిల్ 16), నియోజ కవర్గ స్థాయి (మే 2), జిల్లా స్థా యి (మే 22) రాష్ట్ర స్థాయిలో (జూన్ 2) ఐదు దశల్లో నిర్వ హించబడుతుందన్నారు. రైతులకు సోలార్ కనెక్షన్ల ప్ర యోజనాలు వివరించడం, పాఠశాలల్లో విద్యా ప్రమాణా ల పరిశీలన, మహిళా శిశు సంరక్షణ, పర్యావరణ పరి ర క్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వా ములై విజయవంతం చేయా లని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ, డి ఆర్డీఓ రవీందర్, ఆర్డీఓ స్ర వంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.


# సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టేలా పోస్టులువద్దు

**బోథ్, మార్చ్ 4 (ప్రజా జ్యోతి):** సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టేలా పోస్టులు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ గురుస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన వివరాలను తెలుపుతూ బోథ్ మండల కేంద్రానికి చెందిన జాదవ్ వినోద్ అనే యువకుడు రెండు రోజుల క్రితం భీంపూర్ మండలంలో జరిగిన పెద్దమ్మ తల్లి విగ్రహ ధ్వంసం ఘటనపై సోషల్ మీడియా అయినా ఇన్‌స్టాగ్రామ్ నందు అనుచిత వాక్యాలు చేసినట్లుగా పేర్కొన్నారు. దీంతో జాదవ్ వినోద్ పై బోథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. ముఖ్యంగా అనుచితంగా వ్యాఖ్యలు చేస్తూ రెచ్చగొట్టేలా ప్రవర్తించినందుకుగాను బోథ్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు పుకార్లను నమ్మవద్దని సోషల్ మీడియా నందు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొందరు వ్యక్తులు వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్ లాంటి సామాజిక మాధ్యమాలలో ఇతరులను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్నారని, వారి పట్ల కఠినంగా




వ్యవహరించనున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాలను గమనించేందుకు ప్రత్యేక బృందం ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. కొందరు వ్యక్తులు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తూ ఇరు వర్గాల మధ్య గొడవలకు దారి తీసేలా ప్రవర్తించినట్లయితే పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో ఘనంగా హోలీ వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 4, (ప్రజా జ్యోతి):** కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో, బుధవారం సాయంత్రం హోలీ వేడుకలు ఘనంగా ని ర్వహించారు. ఈ హోలీ వేడు కలలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, సంక్షేమ అధికారి మిల్కా, డి పి ఓ రమేష్, డిఎంహెచ్ఓ న రేందర్ రాథోడ్, డిఐఈఓ శ్రీని వాస్, ఎల్డిఎం ఉత్పల్ కు మార్, మున్సిపల్ కమిషనర్ రాజు, మెప్మా పిడి రాజు, అధి కారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భా గంగా ఒకరికొకరు రంగులు చ ల్లుకుంటూ, హోలీ పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నా రు.



# జిల్లా యువజన కాంగ్రెస్ అ ధ్యక్షుడికి ఘన స్వాగతం

**సిరికొండ, మార్చి 4, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సా యి చరణ్ గౌడ్ 40 వ వార్డు ధోబి కాలనీ కాన్సిలర్ గా గెలు పొంది మొదటిసారి సిరికొండ కు వచ్చిన సందర్భంగా ఆయ నకి గ్రామస్తులు ఘన స్వాగ తం పలికారు. అనంతరం స్థా నిక గ్రామ పంచాయతీ కార్యా లయంలో శాలువాలతో ఘ నంగా సన్మానించారు. అనం తరం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ గౌడ్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ బలోపే తం కోసం యువజన కాంగ్రెస్ కమిటీ లు ఏర్పాటు చేస్తాం అ న్నారు. రానున్న ఎంపిటిసి, జ డ్పీటీసీ ఎన్నికల్లో జిల్లా వ్యా ప్తంగా గెలుపే లక్ష్యంగా యువ జన కాంగ్రెస్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ్డు దత్తాత్రి, ఉప సర్పంచ్ తోక ల రాజు, మండల అధ్యక్షులు షేక్ ఇ మామ్, కంచం లక్ష్మణ్ ,వార్డ్ మెంబర్స్, షేక్ ఇమామ్, సం దీప్, మండల ప్రధాన కార్యద ర్శి బొడ్డు నవీన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పా ల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

**దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బౌనే నగేష్**

**వికలాంగుల కార్పొరేషన్ చైర్మ న్ కు వినతి**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 4, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా దివ్యాంగు ల సంక్షేమ సంఘం అధ్యక్షు డు బౌనే నగేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ ను హైదరాబా ద్ లోని ఆయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలి శారు వికలాంగుల సమస్యల పై వినతిపత్రం సమర్పించా రు. దివ్యాంగులకు అందిస్తు న్నటు వంటి పెన్షన్ 6000/- లు పెంచాలని,దివ్యాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలు ప్రతిశా ఖలో భర్తీ చేయాలని, దివ్యాం గులకు స్వీట్ వెండర్ శాపుల లో 5% శాపులను కేటాయించి వారికి జీవనోపాది కల్పించాల ని,మున్సిపాలిటి పరిదిలో గల ఖలి స్థలంలో దివ్యాంగులకు వ్యాపారాలు చేసుకునేందుకు వారికి అనుమతి ఇచ్చి శాపు లను ఎర్పటు చేసుకునే విదం గా తోడ్పాటు ఇవ్వాలని, ది వ్యాంగుల చట్టం 2016 అమ లు చేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో పటిష్టంగా చేపట్టాల ని, దివ్యాంగులకు మెనిఫెస్టో లో చెప్పిన విదంగా రాష్ట్రవ్యా ప్తంగా వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి అని, ప్రతి పోలీసు స్టేషన్ లో దివ్యాంగులను గౌరవించే వి దంగా మన చట్టం పై చైర్మన్ అవగాహన కల్పించి స్పెషల్ వింగ్ ఏర్పటు చేసే విదంగా ఆ దేశాలు జారీ చేయాలని కోరు తూ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వ ర్మకు వినతి పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆ దిలాబాద్ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షుడు బౌనే నగేష్, పట్టణ గౌర వాధ్యక్షుడు సయ్యద్ హంజా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గే నానయ్య, పట్టణ కార్యదర్శి సిడ్గె సంతోష్, సభ్యులు వినో ద్, రాకేష్, మేరాజ్ తదితరు లు పాల్గొన్నారు.



# జైలు లోను హింసించారు





**నా జైలు శిక్షతో కసి తీరిందా..**

**ఇప్పటికైనా ఖ్యాతన్ పల్లి ము న్సిపల్ ఎన్నికలు నిర్వహిం చండి**

**ఆదిలాబాద్ జైలు నుంచి వి డుదలైన బిఆర్ఎస్ నేత మా జీ ఎమ్మెల్యే బాల్క సుమన్**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 4,( ప్రజా జ్యోతి):** అక్రమంగా తనపై కేసులు న మోదు చేసి ఆదిలాబాద్ జైల్లో పెట్టిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు పోలీసులతో కలిసి జై ల్లోనూ తనను వేధింపులకు గురి చేశారు అని బి ఆర్ ఎస్ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే బా ల్క సుమన్ అన్నారు. 14 రోజులపాటు అదిలాబాద్ జి ల్లా జైలులో శిక్షను అనుభ విం చి బుధవారం బెయిల్ పై వి డుదలైన బాల్క సుమన్ ఈ సందర్భంగా విలేకరులతో మా ట్లాడారు. తనను అరెస్టు చేసి జైల్లో పెట్టడం కక్షపూరిత మైం దని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్ప డు తుందని ఆరోపించారు. హోలీ పండుగ, తన కుమారు డి జన్మదినం లను కూడా ఆ నందోత్సహాల మధ్య జరుపు కోనివ్వ కుండా, కుటుంబ స భ్యులతో సంతోషంగా గ డు పుకొనివ్వకుండా తనను జైల్లో పెట్టారని పేర్కొన్నారు. 10 లు టిఆర్ఎస్ ప్రభుత్వం పరి పా లిం చినప్పటికీ ఎప్పుడు కూ డా ఇలాంటి కక్ష సాధింపు చ ర్యలకు పూనుకోలేదని, కాంగ్రె స్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కూడా పూర్తి కాక ముందే అనేక కక్ష సాధింపు చ ర్యలకు పాల్పడుతోందని, ఇ ప్పుడు తనను జైల్లో పెట్టి కసి తీర్చుకుందని ఆరోపించారు. సిపిఐ తన మిత్రపక్ష పార్టీతో కలిసి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎన్నుకునేందుకు 14 మంది సభ్యులతో తాము కార్యాలయానికి వెళుతుండగా కాంగ్రెస్ గుండాలు తమపై దాడి చేశారని తమను హాల్లోకి వెళ్ళనివ్వకుండా మంత్రిని వెళ్ళనిచ్చారని అందువల్ల తాము ప్రశ్నించినందుకు తమ పై వారే దాడి చేసి అక్రమ కేసు లు బనాయించి తమ పార్టీ నాయకులు 20 మందిని జైల్లో పెట్టారని ఆయన వాపోయా రు. కేతన్పల్లి మున్సిపల్ పరిధిలో కేవలం ఏడువార్డు కౌన్సిలర్లను గెలిచిన కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించు కునేందుకు కుట్ర చేస్తున్నాయ ని ఆయన ఆరోపించారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన తమ పార్టీ అభ్యర్థులు ఏమా త్రం లొంగడం లేదని, అయితే మరో విధంగా తామె కిడ్నాప్ చేసినట్లు తమ పార్టీ వార్డు స భ్యులతో పోలీస్ స్టేషన్ లో ఫి ర్యాదులు చేయించి కేసులు పె ట్టించేందుకు కుట్రలు చేస్తున్నా రని పేర్కొన్నారు. పోలీసులు కూడా కాంగ్రెస్ పార్టీకి ఏజెంట్లు గా మారారని ఆరోపించారు. చట్టం ప్రకారం నడుచుకోకుం డా కాంగ్రెస్ పార్టీ నేతలకు చు ట్టాలుగా మారి వారికి అను కూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎ న్నికల కమిషన్ జోక్యం చేసు కొని ప్రత్యేక అధికారిని నియ మించి, క్యాతన్ పల్లి మున్సి పల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్ని కలను పూర్తి చేయాలని నిష్ప క్ష పాతంగా వ్యవహరిం చాల ని ఆయన కోరారు.





# ఉగాది నంది పురస్కారాలు అందుకున్న తండ్రి కూతురు

**ఖానాపూర్ మార్చి 4( ప్రజా జ్యోతి ):** ప్రేమతో నాన్న లఘు చిత్రానికి ఉత్తమ చిత్రం ఉత్తమ నటి నటులుగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ కు చెందిన డాక్టర్ సుహాసిని, డాక్టర్ వేణుగోపాలకృష్ణ నంది పురస్కారాలు అందుకున్నారు. హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో మెగా ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ సుహాసిని ,డాక్టర్ వేణుగోపాలకృష్ణ లకు అందజేశారు .ప్రేమతో నాన్న మొదటి భాగానికి కూడా ఇదివరకే ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు కుటుంబ విలువలు , భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు , జీవితంలోని కష్టసుఖాల నేపథ్యంలో నిర్మించిన ఉత్తమ చిత్రం ప్రేమతో నాన్న. డాక్టర్ వేణుగోపాలకృష్ణ కూతురు డాక్టర్ సుహాసిని ఇద్దరు వైద్యరంగంలో ఉంటూ కళా రంగంలో కూడా విశిష్ట సేవలందించడం చాలా గొప్ప విషయమని నిర్వాహకులు వర్ణించారు .చైర్మన్ ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ శాసనసభ్యులు అంబికా కృష్ణ తో పాటు మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి తో పాటు టీవీ సినీ కళాకారులు అల్లం అనిల్, సభ్యులు శిరీష రెడ్డి, రుద్ర శ్రీనివాస్,పాల్గొని డాక్టర్ సుహాసిని, డాక్టర్ వేణుగోపాలకృష్ణకు నంది పురస్కారాలు అందజేశారు. ఈ మేరకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం తో పాటు మస్కాపు నివాసులుడాక్టర్ వేణుగోపాలకృష్ణ సుహాసినిలను అభినందించారు



# వీడలేక వీడ్కోలు

**బాసర మార్చ్ 5 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా బాసర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో బుధవారం జరిగిన 10వ తరగతి విద్యార్థినిల వీడ్కోలు సమావేశం అత్యంత భావోద్వేగాల మధ్య జరిగింది. 9వ తరగతి విద్యార్థినిలు పదో తరగతి విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవలం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికగా మారింది. పాఠశాల ప్రాంగణంలో గడిపిన ప్రతి క్షణం విద్యార్థినిల కళ్లముందు కదలాడాయి. తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరిస్తూ విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పుడు పలువురి కళ్లు చెమర్చాయి. ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలు తమ జీవితాలకు వెలుగునిస్తాయంటూ విద్యార్థినిలు ఉద్వేగంగా ప్రసంగించారు. తరగతి గదిలో సందడి, ఆటస్థలంలో కేరింతలు, భోజనాలు పంచుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు కౌగిలించుకుని వీడ్కోలు చెప్పుకున్నారు. రేపు పాఠశాల గంట మోగితే తాము ఇక్కడ ఉండమన్న ఆలోచన వారిని కలిచివేసింది. అయితే తమ సీనియర్ల భవిష్యత్ బంగారుమయంగా ఉండాలని 9వ తరగతి విద్యార్థినిలు ఆకాంక్షించి వారిని సాగనంపారు. వీడ్కోలు అంటే విడిపోవడం కాదు.. కొత్త శిఖరాలను అధిరోహించేందుకు చేసే మరో ప్రయాణం అని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థినిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత చరిత్ర కలిగిన ప్రాంతం "గాంధారి ఖిల్లా"

**ఉట్నూర్,మార్చి 4,( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని గాంధారి ఖిల్లా కు మహోన్నత చరిత్ర ఉందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నా రు. బుధవారం ఉట్నూర్ ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి కార్యా లయ చాంబర్ లో ఆదివాసీ నాయకపోడు ప్రతినిధులు కొమ్మ భీమన్న, నాల్నేని రమ ణ, పుస్తక రచయిత మేసినేని రాజన్న లతో కలిసి గాంధారి ఖిల్లా చరిత్ర భాగం-1 పుస్తకా న్ని ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ప్రాజెక్టు అధికారి మా ట్లాడుతూ పూర్వకాలం ఈ ప్రాంతంలో పాండవులు పర్య టించినట్లు చరిత్ర ఉందని, గిరి జనులు పాండవులను ఆరా ధ్య దైవాలుగా కొలుస్తారని తె లిపారు. తెలంగాణలో వన దే వతలను కొలిచే ఆచారం ప్రసి ద్ధి పొందిందని, ఈ క్రమంలో గాంధారిఖిల్లా మైసమ్మను దేవ తగా కొలుస్తారని తెలిపారు. మహోన్నత చరిత్ర కలిగిన గాంధారి ఖిల్లా ప్రాంత వైభవా న్ని, చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పుస్తక రచన చేయడం అభి నందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సాకేర సర్పంచ్, పుస్తక సహాయ రచ యిత దయ నేని రమేష్, ఆది వాసి నాయక పోడు సాంస్కృ తిక కళా అభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరు లు పాల్గొన్నారు.

